దోస్త్ దరఖాస్తులకు ఆహ్వానం

శంషాబాద్ రూరల్, మే 18: శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు కోసం దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందు శనివారం తెలిపారు. 2024-25 ఏడాదికి గాను బీఏ సీబీఎస్‌సీ(హెచ్‌ఈపీ, హెచ్‌ఈసీఏ కోర్సులు), బీకాం కంప్యూటర్, బీఎస్సీ లైఫ్ సైన్స్ కోర్సుల కోసం విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని వెబ్ ఆప్షన్ ద్వారా శంషాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20 నుంచి 30వరకు కోర్సులను ఎంచుకోవాలని ఆమె కోరారు.

మణికొండలో శ్రీదేవి డిజైనర్ స్టూడియో బొటిక్ ప్రారంభం

స్టూడియోను ప్రారంభిస్తున్న లావణ్య

జూబ్లీహిల్స్, మే 18 : మణికొండలోని న్యూ శ్రీదేవి డిజైనర్ స్టూడియో ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్నది. 15 ఏండ్లుగా.. సినిమా రంగం, స్టైలింగ్‌లోనూ రాణిస్తూ తనదైన ముద్ర వేసుకున్న శ్రీదేవి డిజైనర్ స్టూడియో తన రెండో బ్రాంచ్‌ను మణికొండ ఓయూ కాలనీలో ప్రారంభమైనది. అన్నపూర్ణ ఫొటో స్టూడియో ఫేం లావణ్య సాహుకార ప్రారంభించారు. శ్రీదేవి డిజైనర్ స్టూడియో అధినేత శ్రీదేవి చౌదరికి హీరోయిన్ లావణ్య బెస్ట్ విషెస్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మలక్‌పేట: ప్రపంచ హైపర్ టెన్షన్ డేను పురస్కరించుకొని శనివారం దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, దంత వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు వైద్య శిబిరం కొనసాగింది.

చెత్త వేస్తే చర్యలే..

- రూ.1000 నుంచి 10 వేల వరకు జరిమానా
- నేటి నుంచి శానిటేషన్, యూసీడీ సంయుక్త కార్యాచరణ
- పారిశుధ్య సిబ్బంది, మహిళా సంఘాలతో సమన్వయ సమావేశం

మన్వయ సమావేశంలో మాట్లాడుతున్న డీసీ సేవాఇస్లావత్



సమన్వయ సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘాల ప్రతినిధులు

జూబ్లీహిల్స్, మే 18: రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేసే వారిపై రూ.1000 నుంచి రూ.10వేల వరకు జరిమానా విధించాలని యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. శనివారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో జీవీపీ (గార్బేజ్ వనరబుల్ పాయింట్)ల నిర్మూలనపై పారిశుధ్య సిబ్బంది, మహిళా సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సర్కిల్‌లో ఇప్పటికే సుమారు 20 జీవీపీలను తొలగించామని అన్నారు. మిగిలివున్న 39 జీవీపీలను పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ శానిటేషన్, యూసీడీ విభాగాల ఆధ్వర్యంలో నేటి నుంచి సంయుక్త కార్యాచరణ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించేందుకు జీవీపీ పాయింట్‌ల వద్ద ఉదయం 5 గంటల నుంచి నిఘా పెట్టనున్నట్లు తెలిపారు. రోడ్లపై వ్యర్థాలు వేస్తూ స్వచ్ఛ ఆటోకు చెత్త ఇవ్వని వారికి జరిమానా విధించడంతో పాటు నేరుగా ఇంటి యజమాని వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ డీపీఓ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, పొదుపు సంఘాల సభ్యులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ రాంబాగ్‌లోని రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధం అరవింద్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చ ఆశోక్‌గుప్తా, కోశాధికారి సిద్దెల్లి వీరేశ్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సత్యం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. - అత్తాపూర్

వ్యర్థాల తొలగింపు పనుల పరిశీలన

యూసుఫ్‌గూడలో వ్యర్థాల తరలింపు పనులను న్యాక్ ఏఈ వెంకటేశ్‌తో కలిసి పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు

జూబ్లీహిల్స్, మే 18: వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ-19 సర్కిల్ ఈఈ రాజ్‌కుమార్ సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ నుంచి వరద కాల్వల్లోకి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాల్లో సిబ్బంది సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షంతో వరద కాల్వల్లో చేరిన చెత్త, వ్యర్థాల తొలగింపు పనులను శనివారం డిప్యూటీ ఈఈలు రామచంద్రరాజు, శ్రీరాములు సమీక్షించారు. మ్యాన్‌హోళ్లలో పేరుకుపోయిన చెత్త తొలగింపు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వ్యర్థాలను ప్రత్యేక వాహనాల్లో అప్పటికప్పుడు తరలించాలని ఆయన సూచించారు.

సమన్వయంతో పనిచేయాలి: జడ్సీ

జూబ్లీహిల్స్, మే 18: వర్షాకాలం వస్తున్నందున గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తూ సమమన్వయంతో పనులు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీశ్ పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లిలోని జోనల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరద నిల్వ ప్రాంతాల వద్ద బృందాల మోహరింపు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, పచ్చదనం పెంపునకు మొక్కల సమీకరణ, పారిశుధ్య పనులు, గ్రీన్ వేస్టేజ్ నిర్వహణతో పాటు ట్రాఫిక్, లా అండ్‌ఆర్డర్ అంశాలపై ఆయా విభాగాధికారులతో సమీక్షించారు.

జడ్సీ స్నేహ శబరీశ్‌తో సమావేశంలో పాల్గొన్న ఈఈ రాజ్‌కుమార్, ఏసీపీ రాణి, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత

చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

హిమాయత్‌నగర్, మే 18: రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన చేనేత వస్త్రాలన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేసి, చేనేత పరిశ్రమను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి.వెంకట్రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేతన్నలు వేసిన వస్త్రాలు సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వ ఉండటంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సహకార సంఘాలు, నేతన్నలకు రుణాలు మాఫీ చేసి, వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు నూతన ఆధునీకరణ మగ్గాలను అందించి, ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల ముద్ర లోన్లు మంజూరు చేయాలన్నారు.

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం



పైపులైన్‌బస్తీలో పనులు చేస్తున్న జలమండలి సిబ్బంది

హిమాయత్‌నగర్, మే 18: హిమాయత్‌నగర్‌లోని వీధి నంబరర్-2లోని పైపులైన్‌బస్తీలో శనివారం మంచినీటి పైపులైన్ పనులను నారాయణగూడ జలమండలి అధికారులు ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా బస్తీవాసులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మికి దృష్టికి తీసుకువెళ్లగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చొరవ తీసుకుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, జక్కి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'పోతులూరి' వార్షికోత్సవం

వార్షికోత్సవంలో కార్పొరేటర్ శ్రీలతసురేశ్‌గౌడ్‌ను సన్మానించిన ఆలయ నిర్వాహకులు

బండ్లగూడ, మే 18: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీరబ్రహ్మేంద్ర స్వామికాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ శ్రీలతసురేశ్‌గౌడ్ దంపతులు హాజరై పూజలు జరిపించారు. ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వితరణ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నరసింహచారి, శంకర్‌నాయక్, రాజశేఖర్, ధరంవీర్, ప్రభాకర్, శివకుమార్, శ్రీధర్, జగన్, ప్రవీణ్, సుందర్‌నాయక్, సంతోష్, రాజు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

ఖైరతాబాద్, మే 18: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు వస్తాయని ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ చెన్నప్ప అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాలలో 'విద్య, సాంకేతికత, పరిశోధనల్లో సమగ్రాభివృద్ధి ద్వారా ప్రపంచ అవకాశాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సుకు చెన్నప్ప హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. విద్యలో సాంకేతికతను వినియోగించుకుంటూనే విద్యార్థులు పరిశోధనలు జరుపాలన్నారు. 72 పరిశోధన పత్రాల వ్యాస సంకలనాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, పూర్వ ప్రధానాచార్యులు పూర్ణచందర్‌రావు తో కలిసి ఆవిష్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమలరావు పాల్గొన్నారు. ఉత్తమ పరిశోధన పత్రాలకు గాను మొదటి బహుమతి పి.అజయ్‌కుమార్, రెండో బహుమతి అనురూప, నాగరంజిత, శ్రీలత, మూడో బహుమతి లలిత, మనోజ్ఞ, శ్రీలత, చిన్మయితో పాటు రేష్మ అందుకున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ చెన్నప్ప

జగన్నాథశాస్త్రికి గ్లోబల్ అంబాసిడర్ ఫర్ వాటర్ అవార్డు

అవార్డును అందజేస్తున్న సంస్థ ప్రతినిధి

హిమాయత్‌నగర్, మే 18: ముంబైలోని నెట్‌వర్క్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన డైరెక్ట్ సెల్లింగ్ గ్రోత్ కాన్‌క్లేవ్-2024 లో హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త సోమంచి జగన్నాథ శాస్త్రికి ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ అంబాసిడర్ ఫర్ వాటర్ ఐయోనైజర్ అవార్డు లభించింది. శనివారం ముంబైలోని షణ్ముఖానంద ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార కోచ్, రచయిత శ్రీదీపక్ బజాజ్ చేతుల మీదుగా సోమంచి జగన్నాథశాస్త్రి అవార్డును అందుకున్నారు. ఎనిమిదేండ్లుగా 30 వేల కుటుంబాలకు నీటి ఐయోనైజర్ అందించేందుకు చేస్తున్న కృషికి ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అవార్డు ప్రదానంతో తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

కందుకూరు: 2024-2025గాను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె చెప్పారు.

'నాలా'లు ఇలా.. వర్షాలు వస్తే ఎలా?

- పూడికతీత పనుల్లో జీహెచ్ఎంసీ జాప్యం
- వర్షాలు వస్తే ముంపు తప్పదని స్థానికుల ఆందోళన

కొత్త చెరువు దిగువన మహాత్మాగాంధీనగర్ బస్తీవద్ద వ్యర్థాలతో నిండిపోయిన నాలా

బంజారాహిల్స్, మే 18: జీహెచ్ఎంసీ సర్కిల్-18 పరిధిలో నాలా పూడికతీత పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలానికి ముందే నాలాల్లో పూడికతీత చేపట్టేవారు. గత ఏడాది కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టాల్సిన పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ముఖ్యంగా వేసవిలో పూడికతీత పనులు అనుకున్న రీతిలో ముందుకు సాగకపోవడంతో పలు నాలాలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. ఫిలింనగర్ కొత్త చెరువు దిగువన మహాత్మాగాంధీనగర్ నాలాలో పూడికతో పాటు చెత్తాచెదారం నిండిపోవడంతో వర్షం వస్తే వరదనీరు మొత్తం ఇండ్లలో చేరే ప్రమాదం పొంచిఉంది. బంజారాహిల్స్ రోడ్ నం12లోని కాజానాగర్, బోళానగర్ నుంచి వచ్చే బల్కాపూర్ నాలాలో పలు చోట్ల భారీగా పూడిక పేరుకుపోయింది. రోడ్ నం-1లోని పెన్షన్ ఆఫీస్, చింతల్‌బస్తీ, ప్రేమ్‌నగర్, ఆనంద్‌నగర్‌కాలనీల గుండా సాగే నాలాలో కూడా పెద్ద ఎత్తున చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అకాలవర్షాలు ప్రారంభంకావడంతో ఏ క్షణంలో నాలాలు నిండి ఇండ్లను ముంచెత్తుతాయో అని హడలిపోతున్నారు. గత భారీ వర్షానికి రోడ్ నం-11లోని ఉదయ్‌నగర్‌లో నాలా కూలిన ఘటన నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి అన్ని నాలాల్లో పూడికతీత పనుల్లో వేగం పెంచకపోతే రానున్న వర్షాకాలం ముప్పు తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషనన్లు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఖైరతాబాద్, మే 18: మొదటి పార్లమెంట్ సమావేశాల్లోనే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని లోక్‌సభ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కులగణన ఆధారంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జనసభలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ వీరేందర్, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వక్కలగడ్డ చంద్రశేఖర్, బచ్చలికూర బాలరాజు, గడ్డ యాదన్న, గజ్జెల మల్లికార్జున్, కనకం వంశీ, మైస ఉపేందర్, యాదయ్య, బోరెల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయ ఉపకులపతి విజ్ఞులత

జ్యోతివెలిగిస్తున్న ఉపకులపతి ప్రొఫెసర్ విజ్ఞులత

వ్యవసాయ యూనివర్సిటీ, మే 18: విద్యార్థి దశలో సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ విజ్ఞులత అన్నారు. శనివారం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వర్సిటీ కమ్యూనిటీ కళాశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, కానీ చదువుకునే కాలంలో సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి అంశానికి సోషల్ మీడియాపై ఆధారపడకూడదన్నారు. ఆధునిక టెక్నాలజీని అవసరమైన మేరకే వినియోగించుకోవాలని సూచించారు. వాటికే బానిస కాకూడదని పేర్కొన్నారు. వ్యవసాయ వర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామని రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి దానికి మరింత మెరుగులు అద్దుకుంటే జీవితంలో మంచిస్థాయిలో స్థిరపడవచ్చన్నారు. హెల్ప్‌డెస్క్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ఎల్.సిద్ధోజిరావు పాల్గొని పలు సూచనలు చేశారు. అంతకుముందు కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి కళాశాల నివేదికను వివరించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.70 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar, ...Disputant
And
A. Srikanth Goud and others ...Opponents
NOTICE
To
2. K. Nagashwari W/o P. Ramesh Goud, aged 39 years, Occ: Secondary Grade Teacher, (Emp. I.D. No.1754809), O/o Primary School at Pittlagadda (V) Farooqnagar (M), Rangareddy (D), R/o H.No.8-3-228/678/81, Karmika Nagar, Yousuf Gudda of Hyderabad Dist.
4. P. Ramesh Goud S/o P. Bhagavanth Goud, aged 39 years, Occ: Pro. R.K. Borwells, R/o H.No.2-95/17, Road No46, Masthan Nagar, Jubilee Hills, Hyderabad Dist. ...Opponents
Claim for Recovery of Rs. 2,08,310/- (Rupees Two lakhs Eight thousand Three hundred Ten only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-05-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415